అధికారులు సమన్వయంతో పని చేయాలి

■ కలెక్టర్ జితేశ్ వీ పాటిల్

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ జితేశ్ వీ పాటిల్

కామారెడ్డి, ఫిబ్రవరి 3 : అధికారులందరూ సమన్వయంతో పని చేస్తూ ప్రభుత్వ కార్యక్రమాలను విజయవంతం చేయడానికి కృషి చేస్తున్నారని కలెక్టర్ జితేశ్ వీ పాటిల్ అన్నారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర సివిల్ సర్వీసెస్ డిప్యూటీ కలెక్టర్ అసోసియేషన్ నూతన డైరీని అదనపు కలెక్టర్ చంద్రమోహన్, ఆర్డీవోలతో కలిసి శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అధికారులతో పలు అంశాలను ప్రస్తావిస్తూ జిల్లాలో శాసనసభ ఎన్నికలను సజావుగా నిర్వహించామని అన్నారు. ఇదే స్ఫూర్తితో రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలని సూచించారు. ఈ నెల 8న ఓటరు తుది జాబితా ప్రకటించనున్నందున ఓటరు నమోదు, మార్పులు, చేర్పులకు వచ్చిన క్లయిమ్స్ అన్నింటినీ 7లోగా పూర్తిగా పరిష్కరించాలన్నారు. తప్పులేని ఓటరు జాబితా సిద్ధం చేయాలన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికలకు నోడల్ అధికారులను మార్చామని, వారంతా ఎన్నికల నిర్వహణపై సంపూర్ణ అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. జిల్లాలోని 3, 4 మండలాల్లో ధరణిలో పెండింగ్ ఉన్న దరఖాస్తులపై ప్రత్యేక దృష్టిసారించడంతో ఎంతో పురోగతి సాధించామన్నారు. విద్యార్థులకు ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రాల జారీపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టేలా చూడాలని ఆర్డీవోలకు సూచించారు. సమావేశంలో ఆర్డీవోలు శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్, భుజంగం, సీపీవో రాజారామ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ దయానంద్, భూగర్భజల శాఖ ఏడీ సతీశ్ యాదవ్, పశుసంవర్ధక శాఖాధికారి సింహారావు, మత్స్యశాఖ సహాయ సంచాలకులు వరదారెడ్డి పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన ఉండాలి

చట్టాలపై అవగాహన కల్పిస్తున్న న్యాయవాదులు

కామారెడ్డి, ఫిబ్రవరి 3 : కామారెడ్డి కోర్టు సముదాయ భవనంలో ఎస్సీ, ఎస్టీ చట్టాలపై శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ ఆదేశాల మేరకు షెడ్యూల్డ్ కులాలు, తెగలపై జరిగే నేరాలు, వాటికి సంబంధించిన చట్టాలపై అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ అశోక్ శివరాం నాయక్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా కోర్టు సముదాయంలో సాధారణ సమావేశం ఏర్పాటు చేశారు. పోలీసు అధికారులకు నూతన చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజ్‌గోపాల్‌గౌడ్, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ నిమ్మ దామోదర్‌రెడ్డి, నంద రమేశ్, శేషు, కామారెడ్డి పట్టణ సీఐ చంద్రశేఖర్ రెడ్డి, కామారెడ్డి గ్రామీణ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, భిక్కనూరు సీఐ తిరుపయ్య, కామారెడ్డి సబ్ డివిజన్ ఎస్సైలు, కోర్టు లైజనింగ్ ఆఫీసర్ శ్రీరాం హన్మాండ్లు, విఠల్, కోర్టు డ్యూటీ కానిస్టేబుల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి

బీర్కూర్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి

నస్రుల్లాబాద్, ఫిబ్రవరి 3 : ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని కామారెడ్డి ఎమ్మెల్యే, జహీరాబాద్ పార్లమెంటు సమన్వయకర్త వెంకటరమణారెడ్డి అన్నారు. నస్రుల్లాబాద్, బీర్కూర్ మండల కేంద్రాల్లో పార్టీ కార్యకర్తలతో విస్తృతస్థాయి సమావేశాన్ని శనివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నరేంద్ర మోదీ మరోసారి ప్రధాన మంత్రి కావాలంటే వచ్చే ఎన్నికల్లో బీజేపీని భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షురాలు అరుణతార, నాయకులు దొరబాబు, హన్మాండ్లు, సున్నం సాయిలు పాల్గొన్నారు.

గడువు పొడిగింపు

కామారెడ్డి, ఫిబ్రవరి 3 : ఉపకార వేతనాల కోసం ఈ నెల 31వ తేదీ వరకు గడువును పొడిగించినట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారిణి రజిత శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ కళాశాలల్లో చదువుతున్న అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, మైనార్టీ, డిసెబుల్డ్ విద్యార్థులు ఫ్రెష్, రెన్యూవల్ ఉపకారవేతనాల కోసం http://telanganaepass.cgg.gov.in వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకునేందుకు గడువు పొడిగించినట్లు తెలిపారు.

ఫిర్యాదుల బాక్స్ ఏర్పాటు

బాక్స్‌ను ఏర్పాటు చేసిన నాయకులు

భిక్కనూరు, ఫిబ్రవరి 3 : కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి సూచన మేరకు ప్రజల సమస్యలు ఏమైనా ఉంటే సమయం వృథా చేయకుండా నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ఫిర్యాదుల బాక్స్‌ను శనివారం ఏర్పాటు చేశారు. ఈ మేరకు భిక్కనూరుతోపాటు జంగంపల్లిలో బీజేపీ గ్రామశాఖ అధ్యక్షుడు తిర్మల్ ఆధ్వర్యంలో ఫిర్యాదుల బాక్సును ఏర్పాటు చేశారు. కాచాపూర్ బీజేపీ నాయకులు ఫిర్యాదు బాక్సులను ఏర్పాటు చేశారు.

తాగునీటి సమస్య లేకుండా చూసుకోవాలి

రాజంపేట్, ఫిబ్రవరి 3 : మండల కేంద్రలోని తహసీల్ కార్యాలయంలో ప్రత్యేక, మండల స్థాయి అధికారులు, పంచాయతీ సెక్రటరీలు మంత్రి సీతక్క నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. అన్ని శాఖల అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. పారిశుద్ధ్య నిర్వహణ, నర్సరీల్లో మొక్కలు పెంపకం సక్రమంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. తహసీల్దార్ అనిల్‌కుమార్, నాయబ్ తహసీల్దార్ సంతోషి, ఎంపీడీవో బాలకిషన్, ఎంపీవో రఘురాం, గ్రామ స్పెషల్ ఆఫీసర్లు, పంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి సబ్ జూనియర్ పోటీలకు ఎంపిక

పోటీలకు ఎంపికైన క్రీడాకారులు

కామారెడ్డి, ఫిబ్రవరి 3 : కామారెడ్డి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఇందిరాగాంధీ స్టేడియంలో సబ్ జూనియర్ అండర్ 8, 10, 12, 14 బాలబాలికల సెలక్షన్స్ శనివారం నిర్వహించారు. ఈ పోటీల్లో జిల్లా నలుమూలల నుంచి దాదాపు 1000 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన వారిని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. వీరు ఈ నెల 12వ తేదీ భద్రాదికొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియంలో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి, కార్యదర్శి అనిల్ కుమార్, కోశాధికారి నరేశ్ రెడ్డి, వెంకటేశ్వర్‌గౌడ్, వెంకటి, దత్తాత్రి, నవీన్, వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఆటో బోల్తా : ఒకరి మృతి

నసుల్లాబాద్, ఫిబ్రవరి 3 : బీర్కూర్ శివారులోని తెలంగాణ తిరుమల తిరుపతి దేవస్థానం వద్ద ఆటో బోల్తాపడి నస్రుల్లాబాద్ మండలం మిర్జాపూర్ గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు హన్మాండ్లు(53) మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. తెలంగాణ తిరమల తిరుపతి దేవస్థానంలో తన కూతురు జన్మదిన వేడుకలు జరుపుకొని కుటుంబ సభ్యులతో కలిసి మిర్జాపూర్ గ్రామానికి తిరిగి వెళ్తుండగా ప్రమాదవశాత్తు ఆటో బోల్తా పడింది. హన్మాండ్లుకు తీవ్ర గాయాలు కావడంతో జిల్లా దవాఖానకు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడని తెలిపారు. గాయాలైన నలుగురు కుటుంబ సభ్యులను బాన్సువాడ దవాఖానకు తరలించినట్లు తెలిపారు.

కొనసాగుతున్న శీతాకాల శిబిరాలు

బాన్సువాడ రూరల్, ఫిబ్రవరి 3 : బాన్సువాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలురు, బాలికల ఎన్ఎస్ఎస్ యూనిట్ 1, 2 ఆధ్వర్యంలో మండలంలోని దేశాయిపేట్, సోమేశ్వర్, కొల్లూరు గ్రామాల్లో శీతాకాల శిబిరాలు కొనసాతున్నాయి. శనివారం దేశాయిపేట్‌లో ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పచ్చదనం, పరిశుభ్రతపై వివరిస్తూ మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. సోమేశ్వర్ గ్రామంలో వలంటీర్లు ఎయిడ్స్ వ్యాధి నివారణపై ర్యాలీని చేపట్టారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు యాదాగౌడ్, రుక్మిణి, గంగాధర్, అధ్యాపకులు స్వప్న, దయానంద్, నరేశ్, విఠల్, స్వరూప్ కుమార్, మహేశ్, ఆరిఫ్, స్వప్న, పద్మ, అనుపమ, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి

బాన్సువాడ రూరల్, ఫిబ్రవరి 3 : ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని ఎంఈవో నాగేశ్వర్‌రావు అన్నారు. మండలంలోని బోర్లం క్యాంపు తండా ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఆయన శనివారం పరిశీలించారు. ఉపాధ్యాయుడు చంద్రశేఖర్, మాజీ ఉప సర్పంచు సాయిలు, చందర్ ఉన్నారు.

సమాజ సేవలో నర్సింగ్ విద్యార్థినులు

విద్యార్థులకు శుభ్రత, ఆరోగ్యం గురించి అవగాహన కల్పిస్తున్న విద్యార్థినులు(ఫైల్)

బాన్సువాడ టౌన్, ఫిబ్రవరి 3 : విద్యను అభ్యసించడమే కాకుండా ఆ విద్యను పది మందికి ఉపయోగపడేలా సమాజ సేవ చేస్తున్నారు బాన్సువాడ నర్సింగ్ కళాశాల విద్యార్థినులు. బాన్సువాడ ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ద్వితీయ సంవత్సరం చదువుతున్న వంద మంది విద్యార్థినులు వారి చదువులో భాగంగా సమాజ ఆరోగ్యం గురించి తెలుసుకోవడం కోసం బీర్కూర్ ప్రైమరీ హెల్త్ సెంటర్ పరిధిలోని బీర్కూర్, నస్రుల్లాబాద్ మండలం దుర్కి, నెమ్లి, బాన్సువాడలోని గౌలిగూడ, ఇస్లాంపూర్, గూడెంగల్లీ, శాంతినగర్ కాలనీల్లో కొన్ని రోజులుగా నాలుగు బృందాలుగా ఏర్పడి ఇంటింటికీ వెళ్లి కుటుంబంలోని సభ్యుల ఆరోగ్యం గురించి వివరాలు సేకరిస్తున్నారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి సలహాలు, సూచనలు ఇస్తున్నారు. నర్సింగ్ విద్యలో సమాజ ఆరోగ్యం గురించిన ప్రాక్టికల్‌లో భాగంగా విద్యార్థినులు ఈ సర్వే చేశారని, ప్రతిభ ఆధారంగా వారికి మార్కులను కేటాయిస్తామని సంబంధిత లెక్చరర్లు తెలిపారు.

ప్రజలకు అవగాహన కల్పిస్తారు

కమ్యూనిటీ హెల్త్ సబ్జెక్ట్‌లో భాగంగా విద్యార్థినులు ప్రజల వద్దకు వెళ్లి ఆరోగ్యం తదితర వివరాలు సేకరిస్తారు. సీజనల్, దీర్ఘకాలిక వ్యాధులు, నివారణకు ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పిస్తారు.

- స్వర్ణలత, లెక్చరర్

ఆరోగ్య పరమైన సమాచారం సేకరిస్తాం

ఇంటింటికీ వెళ్లి ఆరోగ్య పరమైన సమాచారాన్ని సేకరిస్తాం. వారికి సలహాలు, సూచనలు చేస్తాం. సమస్యలను తమతో పంచుకున్నప్పుడు వారికి మనోధైర్యం ఇవ్వడంతోపాటు సరైన వైద్య సలహాలను అందిస్తాం.

- చందన, బీఎస్సీ నర్సింగ్ విద్యార్థిని

సేవ చేయడం ఆనందంగా ఉంది

నర్సింగ్ విద్యను అభ్యసించడంతోపాటు సామాజిక సేవ చేయడం ఆనందంగా ఉంది. ప్రజలకు ఉపయోగపడే, సేవ చేసే అవకాశం ఉన్న విద్యను అభ్యసిస్తున్నందుకు సంతోషంగా ఉంది. ప్రజలకు వ్యాధుల గురించి అవగాహన కల్పిస్తాం. భవిష్యత్తులో ఎన్నో ప్రయోజనాలు ఉంటాయి.

- దీపిక, బీఎస్సీ నర్సింగ్ విద్యార్థిని

పోలీసులు పిలుస్తారనే భయంతో వ్యక్తి ఆత్మహత్య

గాంధారి, ఫిబ్రవరి 3: పోలీసులు పిలుస్తారనే భయంతో ఓ వ్యక్తి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని మాతుసంగెం గ్రామంలో శనివారం చోటు చేసుకున్నది. ఎస్సై ఆంజనేయులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.. మాతుసంగెం గ్రామానికి చెందిన నీరడి సాయిలు(46) జిల్లా కేంద్రంలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో అటెండర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. గుర్జాల్ గ్రామానికి చెందిన ఓ మహిళతో అతడికి కొన్ని రోజుల క్రితం గొడవ జరిగింది. ఒకరి జోలికి ఒకరు పోవొద్దని రెండు కుటుంబాల సభ్యులు సర్ది చెప్పుకున్నారు. కాగా.. సదరు మహిళ ఎవరికీ చెప్పకుండా ఇటీవల ఇంట్లో నుంచి వెళ్లిపోయింది. ఆమె కుటుంబీకులు గాంధారి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ విషయంలో తనను పోలీసులు పిలిచి అడుతారనే భయంతో సాయిలు తమ ఇంటి ముందు రేకుల షెడ్డులో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి భార్య విజయ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

ఎల్లారెడ్డి పెద్ద చెరువులో మృతదేహం లభ్యం

ఎల్లారెడ్డి, ఫిబ్రవరి 3: ఎల్లారెడ్డిలోని పెద్ద చెరువులో శనివారం ఒక మృతదేహం లభ్యమైనట్లు ఎస్సై మహేశ్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. నాగిరెడ్డిపేట మండలం ఎర్రకుంట తండాకు చెందిన మలావత్ నీల(33) జనవరి 30వ తేదీ నుంచి కనిపించడం లేదని తల్లి సోనీబాయి నాగిరెడ్డిపేట పోలీసులకు ఫిర్యాదు చేసింది. కాగా.. ఆమె మృతదేహం ఎల్లారెడ్డిలోని పెద్ద చెరువులో లభ్యమైందన్నారు. విషయాన్ని కుటుంబీకులకు తెలియజేసి, కేసు నమోదు చేసుకున్నామని ఎస్సై తెలిపారు.

పాలకవర్గాలు, ప్రత్యేకాధికారులకు సన్మానం

గోర్గల్‌లో ప్రత్యేకాధికారి అమర్‌ప్రసాద్‌ను సన్మానిస్తున్న సీనియర్ నాయకుడు దుర్గారెడ్డి

నిజాంసాగర్/ రామారెడ్డి/ సదాశివనగర్/ మాచారెడ్డి, ఫిబ్రవరి 3: ఐదేండ్ల పాలన ముగించుకున్న పంచాయతీ పాలకవర్గాలతోపాటు కొత్తగా బాధ్యతలు చేపట్టిన ప్రత్యేకాధికారులకు సన్మాన కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. జిల్లా వ్యాప్తంగా పలు గ్రామాల్లో శనివారం సన్మాన కార్యక్రమాలను నిర్వహించారు. నిజాంసాగర్ మండలంలోని గోర్గల్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ అంబవ్వ – సాయిలు దంపతులతోపాటు పాలకవర్గం, పంచాయతీ అధికారులు, గ్రామ ప్రత్యేకాధికారి అమర్‌ప్రసాద్‌ను బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు దుర్గారెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. మహ్మద్‌నగర్ మండలంలోని బుర్గుల్ సర్పంచ్ సవేరాబేగం – అప్జల్ దంపతులతోపాటు వార్డు సభ్యులను గ్రామస్తులు సన్మానించారు. రామారెడ్డి మండలం గోకుల్‌తండా పాలకవర్గాన్ని గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. వారి సేవలను కొనియాడారు. సదాశివనగర్ మండలంలోని లింగంపల్లి గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులకు గ్రామస్తులు శాలువాలు కప్పి సన్మానించారు. ఐదేండ్ల పాటు తమకు సహకరించిన గ్రామస్తులకు తాజా మాజీ సర్పంచ్ సాయిలు, ఉపసర్పంచ్ దామోదర్‌రావుతోపాటు సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. మాచారెడ్డి మండలం అక్కాపూర్ గ్రామంలో పాలకవర్గాన్ని శ్రీలక్ష్మీనర్సింహాచారిటబుల్ ట్రస్టు చైర్మన్ ముత్యాల నర్సింహారెడ్డి సన్మానించారు. మాజీ సర్పంచ్ మమత, మాజీ ఉపసర్పంచ్ ఎల్లయ్య, మాజీ వార్డు సభ్యులు పాల్గొన్నారు. మాచారెడ్డి మండలంలోని 33 జీపీల ఉపసర్పంచులను ఎంపీపీ లోయపల్లి నర్సింగ్‌రావు సన్మానించారు.

బాలల హక్కులపై అవగాహన అవసరం

సదాశివనగర్, ఫిబ్రవరి 3: విద్యార్థులు బాలల హక్కులపై అవగాహన కలిగి ఉండాలని ఇన్‌స్పైర్ సొసైటీ ఫర్ రూరల్ డెవలప్‌మెంట్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడు అమృత రాజేందర్‌రావు అన్నారు. మండలంలోని పద్మాజివాడి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఆయన శనివారం బాలల హక్కులపై అవగాహన కల్పించారు. ఆపద సమయంలో టోల్ ఫ్రీ నంబర్లకు సమాచారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు రవళి, సంజీవ్, సంతోష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు మోడల్ విద్యార్థిని ఎంపిక

ప్రశంసాపత్రం అందుకుంటున్న ప్రణవి

సదాశివనగర్, ఫిబ్రవరి 3: రాష్ట్రస్థాయి సోషల్ స్టడీస్ టెస్టుకు సదాశివనగర్ మోడల్ పాఠశాల విద్యార్థిని ప్రణవి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ భానుమతి శనివారం తెలిపారు. బాన్సువాడలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలో ప్రతిభ చూపిన ప్రణవి రాష్ట్రస్థాయికి ఎంపికైందని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినితోపాటు గౌడ్ టీచర్ లింగమయ్యను ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు రాజశేఖర్, చిత్ర తదితరులు అభినందించారు.

వృద్ధుడిని పరీక్షిస్తున్న వైద్యుడు

ఖత్‌గావ్‌లో ప్రత్యేక వైద్య శిబిరం

బిచ్కుంద, ఫిబ్రవరి 3: మండలంలోని ఖత్‌గావ్‌లో రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. 60 ఏండ్లు పైబడిన 103 మందికి ప్రత్యేక వైద్య నిపుణులు పరీక్షించి మందులు అందజేశారు. ఆరోగ్యం విషయంలో వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో ఖత్‌గావ్ మఠాధిపతి మల్లికార్జున స్వామి, డాక్టర్ ఉమాకాంత్, రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా కోశాధికారి దస్తీరాం, డివిజన్ వైస్ చైర్మన్ డాక్టర్ విక్రమ్, బిచ్కుంద చైర్మన్ కోలావార్ కుమార్‌సేట్, వైస్ చైర్మన్ రచ్చ శివకాంత్, సభ్యులు డాక్టర్ నర్సింహులు, హుండే బస్వరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ధర్మాన్ని కాపాడడం అందరి బాధ్యత

బిచ్కుంద ఫిబ్రవరి 3: ధర్మాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉన్నదని తొగుట పీఠాధిపతి మాధవానంద సరస్వతి అన్నారు. బిచ్కుందలోని అయ్యప్ప స్వామి ఆలయంలో పూజారి గజానన్ పంతులు ఆధ్వర్యంలో బ్రాహ్మణ కుటుంబాలు సామూహికంగా శనివారం ఏర్పాటుచేసిన పూజా కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా భగవద్గీత విశ్లేషణ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో బిచ్కుంద, జుక్కల్, మద్నూర్ మండలాల బ్రాహ్మణులు, అయ్యప్ప ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

హైమాస్ట్ లెట్ల ప్రారంభం

నిజాంసాగర్ ఫిబ్రవరి 3: జుక్కల్ మండలంలోని నాగల్‌గావ్ గ్రామంలో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను గ్రామ మాజీ సర్పంచ్ కపిల్ పాటిల్ శనివారం ప్రారంభించారు. ఎంపీ బీబీ పాటిల్ మంజూరు చేసిన నిధులతో హైమాస్ట్ లైట్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు జగదీశ్ గురూజీ, అనిరుధ్, బాలాజీ, నాందేవ్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్లు అందజేత

పిట్లం/ రామారెడ్డి, ఫిబ్రవరి 3: పిట్లం మండలంలోని కిష్టాపూర్, చిల్లర్గి గ్రామాలకు చెందిన ఇద్దరు యువకుల నాలుగు నెలల క్రితం తమ సెల్‌ఫోన్లను పోగొట్టుకున్నారు. పూర్తి వివరాలతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు సీఈఐఆర్ పోర్టల్‌లో వివరాలు నమోదు చేసి.. ఫోన్లను గుర్తించి, స్వాధీనం చేసుకున్నారు. వాటిని బాధితులకు శనివారం పిట్లం పోలీస్‌స్టేషన్‌లో అందజేశారు.

కామారెడ్డికి చెందిన రాజమణి రామారెడ్డిలో ఫిబ్రవరి ఒకటో తేదీన సెల్‌ఫోన్‌ను పోగొట్టుకున్నది. వెంటనే రామారెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేయగా.. వారు సీఈఐఆర్ యాప్ ద్వారా ఫోన్‌ను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. దానిని బాధితురాలికి శనివారం అందజేశారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

WANTED
★నిజామాబాద్‌లో పనిచేయుటకు LADY CARE TAKER కావలెను. భోజనం + వసతి సౌకర్యం + జీతం ఇవ్వబడును. సంప్రదించండి. ఫోన్ : 9154545433
NTZ-324515

WANTED
★సూర్య ఎంటర్‌ప్రైజెస్: టూత్‌బ్రష్, పెన్స్, కాటన్ విక్స్, మిషన్స్‌పై ప్రతినెలా అధిక ఆదాయం, 50% తిరిగి కొనుగోలు, టూత్‌బ్రష్, స్క్రబ్బర్, పెన్స్ కొరకు జిల్లాల వారీగా డీలర్స్ కావలెను. 7794907692.
NT-311506

WANTED
★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-319429-All

CHANGE OF NAME
★I, MUPPEDA LAKSHMI, W/o. Muppeda Ramulu, R/o. H.No. 7-74/6/B, Velmal, Nandipet, Nizamabad, TS. My Name Changed as MUPPEDA BHULAXMI, W/o. Muppeda Ramulu for all future purpose.
NT-319372

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే,
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
" పేరు మార్పిడి " ప్రకటన 4 లైన్లకు 250/-
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
GST వర్తించును
సెల్: 91827 77590

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

వార్షిక పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

గాంధారి, ఫిబ్రవరి 3: ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులు వార్షిక పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కృషిచేయాలని ఎంఈవో సేవ్లా నాయక్ అన్నారు. గాంధారి ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఆయన శనివారం సందర్శించారు. అన్ని తరగతుల గదులను పరిశీలించారు. ఎస్సెస్సీ విద్యార్థులను వార్షిక పరీక్షలకు సిద్ధం చేయాలని అన్నారు. పరీక్షలు అంటే భయం లేకుండా, స్వేచ్ఛగా చదువుకునే విధంగా చూడాలన్నారు. విద్యార్థులు సెల్‌ఫోన్లకు దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రాజ్‌పండిత్, సీఆర్పీ రాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంఈవో సేవ్లానాయక్

బోరుబావుల తవ్వకం

నిజాంసాగర్, ఫిబ్రవరి 3: జుక్కల్ మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో జడ్పీటీసీ నిధులు లక్షా 50 వేల రూపాయలతో, బస్టాండ్‌లో ఎంపీపీ నిధులు లక్షా 50వేల రూపాయలతో నూతన బోరు బావుల తవ్వకం పనులను శనివారం ప్రారంభించారు. పాఠశాలలో విద్యార్థులు, బస్టాండ్‌లో ప్రయాణికుల తాగునీటి ఇబ్బందులు తీర్చేందుకు బోరుబావులను తవ్వించినట్లు స్థానిక నాయకులు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు దాదారావు పటేల్, నీలూపటేల్, రాములు సేట్, గంగాధర్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

ఎల్లారెడ్డి, ఫిబ్రవరి 3: తాడ్వాయి మండలంలోని కరడ్‌పల్లి గ్రామ గుడాడి రెడ్డి సంఘం కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఏలేటి సూర్యకాంత్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా నల్లవెల్లి సుభాష్‌రెడ్డి, కోశాధికారిగా ఏలేటి రాజ్‌రెడ్డి ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గానికి సభ్యులు శాలువాలు కప్పి సన్మానించారు.

స్థల పరిశీలన

నిజాంసాగర్, ఫిబ్రవరి 3: నిజాంసాగర్ బస్టాండ్‌లో నిర్మించే వాష్‌రూముల కోసం మాజీ జడ్పీటీసీ జయప్రదీప్, మాజీ వైస్ ఎంపీపీ మల్లికార్జున్ శనివారం స్థలాన్ని పరిశీలించారు. రూ.20 లక్షల వ్యయంతో వాష్‌రూమ్‌లను నిర్మించనున్నట్లు తెలిపారు. వారి వెంట నాయకుడు గౌస్ ఉన్నారు.

డ్రైనేజీల నిర్మాణానికి భూమిపూజ

బిచ్కుంద, ఫిబ్రవరి 3: బిచ్కుందలోని